భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

చిత్తూరుఅర్బన్: ఏపీ భూహక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ చిత్తూరు బార్ అసోషియేషన్ నేతృత్వంలో న్యాయవాదులు బుధవారం స్థానిక పాత కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ చట్టం సామాన్య ప్రజల పాలిట శాపంగా మారుతుందని హెచ్చరించారు. చిత్తూరు కోర్టు ముందు న్యాయవాదులు మానవహారం నిర్వహించారు. అసోషియేషన్ నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా...

మోగిన సమ్మె సైరన్

విధులను బహిష్కరించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బండెడు చాకిరీ... బిత్తెడు జీతం... నెలాఖరుకు జీతం వచ్చే పరిస్థితి లేదు.. ఏండ్ల తరబడీ పనిచేస్తున్నా పెరగని జీతం.. ఇదీ సమగ్రశిక్ష ఉద్యోగుల పరిస్థితి. మహాపాదయాత్రలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామన్న జగన్ హామీ హామీగానే మిగిలిపోయింది. నాలుగున్నర ఏండ్ల పాటు జగన్మోహన్‌రెడ్డిపై నమ్మకం పెట్టుకున్న ఉద్యోగుల నమ్మకం సడలింది. ఎన్నికలొచ్చేస్తున్నాయి.. నేడో.. రేపో.. ఎన్నికల నోఫికేషన్ విడుదలకానుంది. ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడు అంటూ సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె సైరన్ మ్రోగించారు. బుధవారం నుండీ రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కిరించి సమ్మెకు పూనుకున్నారు. చిత్తూరు జిల్లాలో సమగ్రశిక్షా అభియాన్‌లో వివిధ విభాగాల్లో 300మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్నారు.

బారెడు చాకిరీ.. బిత్తెడు జీతం ..

సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చే జీతం బిత్తెడు, చాకిరీ బారెడు. డిగ్రీలు, డీఈడీలు చేసిన నిరుద్యోగులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా సమగ్రశిక్షా అభియాన్‌లో చేరారు. ఉద్యోగంలో చేరి 12 నుంచి 15 సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చే జీతంలో మార్పులే నెలకు రూ.20వేలు జీతం ఇస్తున్నా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పోల్చితే ఏమాత్రం సరిపొదు. ఉద్యోగభద్రత లేకపోవడంతో ఎప్పుడైనే తొలగించవచ్చు. కేజీబివి టీచర్స్‌కు అరకొర జీతాలు పెంచినా అమలు నోచుకోవడం లేదు. సమగ్ర శిక్షా అబియాన్‌లో పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సిఆర్‌పిఎస్‌లు, పార్టుటైం ఇన్‌స్టెటర్లు, మెస్జర్లు, ఐఈఆర్‌పిలుగా పనిచేస్తున్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వీరికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు.

పాదయాత్ర హామీ గాలికి..

మహాపాదయాత్ర సందర్భంగా అప్పటి ప్రతిపక్షనేత జగన్‌మోహ్మన్‌రెడ్డి సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేండ్లు గడుస్తున్నా పట్టించుకోకపోవడంతో సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సమ్మె సైరన్ మ్రోగించారు. బుధవారం నుండీ రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు పూనుకున్నారు. చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న వారంతా విధులను బహిష్కరించి జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించేత వరకు సమ్మెను కొనసాగిస్తామని సమగ్రశిక్షా అభియాన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసి నాయకులు శ్రీనివాసయాదవ్, విల్వనాథం స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులు వందల సంఖ్యలో పాల్గొన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల పోరాటానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య, సిఐటియు నాయకులు జ్యోతి, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు గంటా మోహన్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సమగ్రశిక్షా అభియాన్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ఉద్యోగుల డిమాండ్స్ ఇవే....

సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి విద్యాశాఖలో విలీనం చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి, పిఆర్‌సి ప్రకారం హెచ్‌ఆర్ పాలసీ అమలు, కనీస వేతనాలు అమలు చేయాలి, పార్టుటైం విధానాన్ని రద్దుచేసి ఫుల్‌టైం కాంట్రాక్టు విధానం అమలు, రూ.10లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాట్యూటీ అమలు, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు, వేతనాలతో కూడిన మెడికల్ సెలవులు, ఉద్యోగుల ఖాళీలు భర్తీ, జాబ్ చార్టు అమలు, రూ.20లక్షలకు పెంచి పెండింగ్ ఎక్స్‌గ్రేషియో చెల్లింపు, కారుణ్య నియామకాలు, మహిళా ఉద్యోగులకు 180 రోజులు ఏడాదికి ప్రసూతి సెలవులు, మండల స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎంఈఒల ద్వారా జీతాలు చెల్లింపు వంటి డిమాండ్ల సాధన కోసం సమగ్రశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు బుధవారం నుండీ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు పూనుకున్నారు.

ఎస్ఆర్ పురం: మండలంలోని విద్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది సమ్మె చేయడానికి సిద్ధమయ్యారు. దీంతో స్థానిక మండల విద్యాశాఖ అధికారులు అరుణాచలం రెడ్డి, సబర్మతిలకు సమ్మె నోటీసును సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, వెంటనే రెగ్యులైజేషన్ చేయాలని, పెండ్డింగ్‌లో వున్నా వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష సిబ్బంది సమ్మెలో పాల్గొనడంతో అధికారులే అటెండర్ విధులను కూడా చేసుకుంటున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, సిఆర్ఎంటిలు, పిటిఐలు మెసెంజర్ సమ్మెలో పాల్గొన్నారు.-

ఎంఈవోకు సమ్మె నోటీసు అందిస్తున్న సిబ్బంది

జగన్‌ని ఇంటికి పంపుతాం..

- భిక్షాటన, వంటావార్పు, ఒంటి కాలిపై నిలబడి అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

సమస్య పరిష్కారం కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని, సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించకుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దిగిపోవడం కాయమని అంగన్వాడీ యూనియన్ల నాయకులు సుజని, బుజ్జి, ప్రభావతి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం స్థానిక చిత్తూరు సిడిపివో కార్యాలయం ఎదటు ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీల సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ల నాయకులు మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించి సామరస్యంగా చర్చించి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయకపోగా అధికార పార్టీకి సంబంధించిన రాజకీయ నాయకులతో బెదిరించడం ప్రభుత్వానికి తగదన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తన పాదయాత్రలో నేను అధికారంలోకి వస్తే అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయమైన సమస్యలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇస్తున్న వేతనం కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువగా ఇస్తామని హామీ ఇచ్చి అంగన్వాడీ వర్కర్ల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఎన్నికలు సమీపించే రోజులు దగ్గర పడుతున్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుటీతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్‌గా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌లను రద్దు చేయాలన్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ప్రభుత్వ తీరును నిరశిస్తూ భిక్షాటన చేశారు. కార్యక్రమంలో చిత్తూరు ప్రాజెక్టు పరిధిలోని చిత్తూరు అర్బన్, రూరల్, గుడిపాల మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరులో ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

నగిరి ప్రాజెక్టులో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు

భిక్షాటన చేస్తూ..

కార్వేటినగరం: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లు, హెల్పర్స్ వేతనాలు పెంచాలని చేపట్టిన సమ్మె బుధవారం 9వ రోజు కొనసాగింది. అంగన్వాడీలు గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అంగన్వాడీల యూనియన్ నాయకులు మమతా, రాధమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించడంలో మొండిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అనంతరం పురవీధులలో భిక్షాటన చేపట్టారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాణి, నాగమ్మ, యువరాణి, కార్వేటినగరం, వెదురుకుప్పం, శ్రీరంగ రాజపురం మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

వంటావార్పుతో..

పుంగనూరు: అంగన్వాడీల న్యాయమైన సమస్యలపై చేస్తున్న సమ్మెలో భాగంగా నిరసన తెలుపుతూ బుధవారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు 9వ రోజు నిరవధిక సమ్మె కొనసాగించారు. అంగన్వాడీలు నాయకులు మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. కార్యక్రమంలో రత్నమ్మ, సునంద, కే.విజయ కుమారి, ఈవి.రమణమ్మ, పుణ్యవతి పాల్గొన్నారు.

పుంగనూరులో వంటావార్పు

యాదమరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట

ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం ఆంధ్ర'

కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడోత్సవాలను నగర పాలక సంస్థ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు పక్కాగా చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. బుధవారం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం నిర్వహణపై వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాల నిర్వహణను సంబంధించి వార్డుస్థాయిలో ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. వార్డుస్థాయిలో జట్లకు సరిపోయేలా క్రీడాకారుల ఎంపిక పూర్తి చేయాలని, ఎంపిక చేసిన క్రీడామైదానాల్లో క్రీడల నిర్వహణకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మైదానాల్లో ఏర్పాట్లను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ.. ఎక్కడా లోపాలు లేకుండా చూడాలన్నారు. క్రీడల నిర్వాహణకు సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తిచేయాలన్నారు. సీఎంఎం గోపి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన బాల గణిత అవధానం

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండలంలోని పెదగంటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కేకే.లువంతి, టి.దిషితలు అవధానులుగా వ్యవహరించి పలువురు అడిగిన ప్రశ్నలకు అవలీలగా సమాధానాలు చెప్పి అందరిని అబ్బురపరిచారు. జనవిజ్ఞాన వేదిక, ఆంధ్రప్రదేశ్ మ్యాథ్స్ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో మెంటరుగా వ్యవహరించిన హెచ్.అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న గణిత శక్తులను వెలికి తీసేందుకు అవగాహన కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. పాపుదేసి ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో జాతీయ గణిత దినోత్సవంలో భాగంగా ఎంఈఓ గుణశేఖర్ మాట్లాడుతూ మండలంలో మొదటిసారి ఈఅవధాన కార్యక్రమం జరుగుచున్నదని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు గణితంపై భయాన్ని పోగొట్టవచ్చని తెలిపారు. 8 అంశాలు అయినా మనః సంకలనము, వంద వరకు ఎక్కములు, వర్గాలు, వింతచదరాలు, ఘన మూలాలు, వార గణన, రామానుజన్ సంఖ్యగా గల వర్గాలు, పెద్ద సంఖ్యలకు ఘన మూలాలను తెలిపారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన గణిత టీచర్లను దేశి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జయంతి సత్కరించారు. జిల్లా గణిత ఫోరం ప్రధాన కార్యదర్శి చంద్రమ నాయుడు, మ్యాథ్స్ టీచర్లు హంస, సరళ, భాస్కర్ రెడ్డి, హైమావతి, శేషగిరిరావు, జవహర్ రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.


బాల గణిత అవధానులను, కన్వీనర్‌కు సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

'జగనన్న విదేశీ దీవెన'తో రూ.1.25కోట్లు ఆర్థికసాయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతిభావంతులైన విద్యార్థుల బ్రతుకుల్లో వెలుగులు నింపే బహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించినందుకు జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ కతజ్ఞతలు తెలిపారు. బుధవారం జగనన్న విదేశీ విద్యాదీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహం అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వర్చువల్ విధానంలో జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్, నగర మేయర్ అముద, ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, జెడ్పి వైస్ ఛైర్‌పర్సన్ రమ్య, పాల ఏకిరీ సంఘం ఛైర్మన్ కుమార రాజా, స్త్రీ శిశు సంక్షేమశాఖ జోనల్ ఛైర్ పర్సన్ శైలజారెడ్డి, జెడ్‌పి మహిళా స్థాయి సంఘ ఛైర్‌పర్సన్ భారతి, సాంఘీక, బిసి సంక్షేమశాఖల జిల్లాస్థాయి అధికారులు డాక్టర్ రాజ్యలక్ష్మి, రబ్బానీ బాషా, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన క్రింద ఈ విడతలో రూ.1.25కోట్లు ఆర్థిక సహాయం అందుతున్నదని, జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంపై వివిధ కళాశాలల ప్రిన్సిపల్ లు, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బందితో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రోత్సహించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరిస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థుల బ్రతుకుల్లో వెలుగులు నింపే ఈకార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రికి కతజ్ఞతలని తెలిపారు. ఈకార్యక్రమం అనంతరం రూ.1,24,87,162 మెగా చెక్కును ముఖ్య అతిథుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు.



విద్యార్థులకు మెగా చెక్కును అదిస్తున్న జిల్లా కలెక్టర్

క్షేత్రస్థాయిలో పరిశీలన వేగవంతం : డిఆర్ఓ

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ రాజశేఖర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: డిసెంబర్ 9వ తేదీ వరకు వచ్చిన క్లెయిమ్‌లకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన వేగవంతంగా జరుగుతోందని, 2024 జనవరి 5 ఓటర్ల జాబితాలను విడుదల చేయడం జరుగుతుందని, 22వ తేదీన జిల్లా ఎన్నికల పరిశీలకులు రానున్నారని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు. బుధవారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ మీటింగ్ హాల్‌లో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ డిసెంబర్ 9 వరకు వచ్చిన క్లైమ్‌లను వేగవంతంగా పరిష్కారం చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఫారం-6కు సంబంధించి దరఖాస్తులు నిరంతరం స్వీకరించడం జరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో ఈవీఎంలపై అవగాహన కోసం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని మండలస్థాయిలో కూడా పరిశీలించుకోవచ్చు అని అన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో వివిధ దశలలో నిర్వహించబడుతున్నదని వివరించారు. ఎన్నికల జాబితాకు సంబంధించి పరిశీలకులు పోలా భాస్కర్ ఈనెల 22న జిల్లాలో పర్యటించనున్నారని 22 సాయంత్రం 4.30 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నుంచి డిసిసి అధ్యక్షులు భాస్కర్, పరదేశి, బిజెపి నుంచి అట్లూరి శ్రీనివాసులు, వైయస్సార్ కాంగ్రెస్ నుంచి ఉదయకుమార్, టిడిపి నుంచి సురేంద్ర కుమార్, సూపరింటెండెంట్ బ్యూలా పాల్గొన్నారు.

ఆగని గజదాడులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

అటవీశాఖ నిర్లక్ష్యంతో మండలంలో ఏనుగుల దాడులు ఆగడం లేదు. మంగళవారం రాత్రి వెలుతురుచేను పంచాయతీ సిజిఎఫ్ కాలనీ సమీపంలో ఏనుగుల గుంపు చెరకు, వరి పంటలపై దాడులు చేసి తిని తొక్కి నాశనం చేశాయి. ఒక సంవత్సర కాలంగా చెరకు పంటపై పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయని రైతు చిన్నమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే నష్టపరిహారం తమకు ఏమాత్రం సరిపోవడం లేదని, ఏనుగులను గ్రామాల్లోకి రాకుండా నియంత్రించేందుకు అటవీశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టి వ్యవసాయాన్ని కొనసాగే విధంగా చూడాలని వేడుకున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఏనుగుల నియంత్రించేందుకు సరైన చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.


ఏనుగుల దాడిలో ధ్వంసమైన చెరకు పంట

అంగన్వాడీ పిల్లల్ని మాతో కలపొద్దు

డిఆర్‌ఒకు ఫ్యాప్టో నేతల వినతి

డిఆర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నేతలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: న్యాయమైన సమస్యల సాధన కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే అంగన్వాడీ పిల్లల్ని ప్రాథమిక పాఠశాలల్లో కూర్చోబొట్టి మధ్యాహ్న భోజనం పెట్టమనడం సమజసం కాదని ఫ్యాప్టో నేతలు జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఫ్యాప్టో నేతలు మునాఫ్, జీవి రమణ, గోఫినాథ్, దేవరాజుల రెడ్డిలు మాట్లాడుతూ బోధనేత విధులతో సతమతమౌతున్న ఉపాధ్యాయులపై అంగన్వాడీ పిల్లలకు భోజనం పెట్టమనడం సరికాదని, అంగన్వాడీల న్యాయమైన కోరిక పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిచకపోకా ప్రాథమిక పాఠశాల్లో పిల్లల్ని విలీనం చేసేలా ఆదేశాలు జారీ చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యపై సానుకూలంగా స్పందిచి పరిష్కరించాలన్నారు.

జగనన్న పాలవెల్లువ ప్రారంభం


పాలవెల్లువ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటే గౌడ

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని కల్లుపల్లి సచివాలయం, కలగటూరు సచివాలయంలో సుమారు రూ.36లక్షల వ్యయంతో 'జగనన్న పాలవెల్లువ' కేంద్రాలు బుధవారం ఎమ్మెల్యే వెంకటే గౌడ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ జగనన్న పాల వెల్లువ పథకం కింద అమూల్‌తో ఒప్పందం వల్ల లీటర్ పాలకు రూ.20ల వరకు అదనంగా ఆదాయం అందిస్తోందన్నారు. మధ్య దళారీలు, కమీషన్ ఏజెంట్లకు స్వస్తి పలుకుతూ ప్రతి 10 రోజులకు ఒకసారి అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు జమ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణ, జడ్పిటిసి చంద్రమ్మ, సర్పంచ్, పాడిరైతులు పాల్గొన్నారు. అనంతరం గంగవరం సచివాలయం-1లో ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు సీఎం జగనన్న ఎన్నో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలను వైద్య ఆరోగ్యశాఖలో తీసుకొచ్చారని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇకపై రూ.25లక్షల విలువైన వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవడం ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించారని కొనియాడారు.

అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలి

కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి, వల్లం రాజేంద్ర ప్రసాద్, జిల్లా కన్వీనర్ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న కుక్, కమాటీ, వాచ్‌మెన్, వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అలాగే ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు రూ. 2వేలకు పెంచాలని, పెండింగ్లో ఉన్న కోటి 70లక్షలు కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వసతి గహాల్లో మరుగుదొడ్లు, స్నానపు గదులు ఏర్పాటు చేయాలని, అమ్మాయిల హాస్టల్స్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి సంవత్సరం లాగే ట్రంకు పెట్టలు, ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు పంపిణీ చేయాలని, విద్యార్థులకు మెడికల్ కిట్లు అందజేయాలని కోరారు. పెండింగ్‌లో విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రిని కలిసిన నూతన కమిటీ

మంత్రి రోజాను సత్కరిస్తున్న నూతన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి- నగరి: పట్టణంలోని జామియా, మక్కా మసీద్‌లకు నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు మంత్రి ఆర్కేరోజాను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను దుస్సాలువలతో సత్కరించి కమిటీ వివరాలను తెలియజేశారు. తమ సహకారం పూర్తిగా ఉంటుందని తమకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కమిటీ అధ్యక్షులు ఎంఎం హబీబుల్లా, కార్యదర్శి వి.ఎ.తమీన్, ఉపాధ్యక్షులు హాజీ ఎస్ఈ అబ్దుల్ రహమాన్, ఉపకార్యదర్శి ఎం.అన్వరుద్దీన్, కోశాధికారి జి.యూనస్, కార్యనిర్వాహక సభ్యులు కెఇ. ఖాజా మొహిద్దీన్, ఎంఎం.నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

పోలింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన

పోలింగ్ స్టేషన్‌లో అవగాహన కల్పిస్తున్న తహాశీల్దార్

ప్రజాశక్తి- సోమల: మండలంలోని పెద్దఉప్పరపల్లి, ఆవులపల్లి పోలింగ్ కేంద్రాలలో తహాశీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి ఈవీఎంలపై ఓటర్లకు ఎలా ఓటు వేయాలన్న విధానం గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈవీఎంలలో ఓటు వేసిన తర్వాత వీవీ ప్యాడ్‌లో బీప్ సౌండ్ వస్తుందని, ఆ తర్వాత ప్రింటర్ ద్వారా ఓటు నమోదు అయినట్లు వివరాలు తెలుస్తాయని, ఇవి ప్రజలు ఓటర్లు తెలుసుకొని అందుకు అనుగుణంగా ఓటు వేసేటప్పుడు అవగాహన కలిగి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డిటి రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వం తక్షణం

పార్లమెంట్ రద్దు చేయాలి

ప్రజాశక్తి- పుంగనూరు: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తక్షణమే పార్లమెంటు రద్దు చేయాలని ప్రతిపక్షం లేకుండా పార్లమెంట్ నడపడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షుడు ఎస్.సజ్జాద్ బాష బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మొత్తం పార్లమెంటు సభ్యులు బయటికి గెంటేయడం సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యంలో తగదన్నారు. ఈప్రభుత్వాన్ని రాష్ట్రపతి రద్దు చేయాలి అన్నారు. భారత చరిత్రలో 142మంది పార్లమెంట్ సభ్యులు బహిష్కరించడం ఇదే మొదటిసారి అని వచ్చే ఎన్నికల్లో ప్రజలే బిజెపికి బుద్ధి చెబుతారని, ఇండియా కాంగ్రెస్ కూటమి గెలుపు తధ్యమని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళలో పోటీ చేయకుండా ఆంధ్రప్రదేశ్లో పోటీ చేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడే అవకాశం ఉందన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా అక్బర్, భగత్ రవి

ప్రజాశక్తి - క్యాంపస్

విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని, నాలుగో మహాసభను దిగ్విజయంగా పూర్తి చేసుకుని జిల్లా నూతన కమిటీని ఎను నకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్ పేర్కొన్నారు. నూతన నాయకత్వం విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా అక్బర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా - భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షులుగా అశోక్, హరి, తేజ, సహాయ కార్యదర్శులుగా హరిత, వినోద్, రవి, ప్రసాద్, తొమ్మిది మందిని ఆఫీస్ బేరర్స్‌గా, 19 మందితో ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఏర్పడింది. నూతన కార్యదర్శి రవి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ప్రభుత్వ హాస్టల్ సమస్యల పై, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన హాస్టల్ కై, టీటీడీ విద్యా సంస్థలోని సమస్యల పై పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు.

పోలీసులకు 'హీరో'వాహనాలు

ప్రజాశక్తి - సత్యవేడు

సత్యవేడు మండలంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ పరిశ్రమ అయిన హీరో పరిశ్రమ సి.ఎస్.ఆర్ నిధులతో తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి, జిల్లా పోలీసు శాఖ అవసరాల నిమిత్తం 80 హీరో గ్లామర్ మోటారు సైకిళ్లను వితరణగా అందించారు. గతంలో 120 ద్విచక్ర వాహనాలు వితరణగా ఇవ్వగా ఈసారి 80 వాహనాలు ఇచ్చారు. మొత్తం 200 వాహనాలను అందించారు. ఈ కార్యక్రమంలో హీరో పరిశ్రమ సెక్యూరిటీ చీఫ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ కిరణ్ పాల్గొన్నారు

మాస్టర్‌ప్లాన్ రోడ్లను వేగవంతం చేయండి

తిరుపతి టౌన్ : నగరంలో నిర్మిస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్లానింగ్ అధికారులతో బుధవారం సాయంత్రం కమిషనర్ హరిత ఐఏఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తొలగించేందుకు నూతన మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటి ప్లానర్ బాలసుబ్రమణ్యం, సర్వేయర్ కోటేశ్వర రావు పాల్గొన్నారు.

వెలుగు సిసి లక్ష్మయ్య సేవలు భేష్

లక్ష్మయ్యను దుశ్శాలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటే గౌడ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రం వెలుగు సీసీగా పనిచేస్తున్న లక్ష్మయ్య పదవీ విరమణ సందర్భంగా స్థానిక షాదీ మహల్‌లో బుధవారం ఆయనకు ఘనసన్మానం నిర్వహించారు. ఈకార్యక్రమానికి పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్.వెంకటేగౌడు వైయస్సార్ పార్టీ రాష్ట్రకార్యదర్శి మొగసాల కష్ణమూర్తి, పలమనేర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహల్లాద, ఏసి హరినాథ్‌లు సీసీ లక్ష్మయ్యకు దశ్శాల కప్పి పూలమాలవేసి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2002 సంవత్సరంలో ట్రైనింగ్ కోఆర్డినేటర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి 2004లో సీసీగా ప్రమోషన్ పొంది. చిత్తూరు జిల్లాలోని 10మండలాలలో సీసీగా పనిచేసి బైరెడ్డిపల్లి మండలంలో 9 సంవత్సరాలకు పైగా ఆయన అందించిన భేష్ అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రహల్లాద్, జెడ్‌పిటిసి కేశవులు, ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ, రిటైర్డ్ డిపిఎం నరసింహ, చెంగారెడ్డి, హౌసింగ్ ఏఈ స్వామిదాస్, ఏపిఎం లలిత, మొగిలి ఈశ్వర్, సంఘమిత్రలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్యశ్రీపై అవగాహన తప్పనిసరి

జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు

ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రవిరాజు

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన తప్పనిసరి అని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలో గోపిశెట్టిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి రూ. 5లక్షలు వర్తింప చేశారని, పేదలకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు రూ. 25లక్షలకు పెంచారన్నారు. ఈవిషయాన్ని సిబ్బంది క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పొందే వారికి రోజుకి రూ. 225ల చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే రక్తహీనత ఉన్న బాలింతలు, గర్భవత్తులను విధిగా గుర్తించి వారు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించి రక్తహీనత లేని సమాజ నిర్మాణానికి కషి చేయాలని సూచించారు. డాక్టర్ హేమశ్రీ, సీహెచ్ఐవొ రాజేశ్వరీ, వైద్యసిబ్బంది పలువురు పాల్గొన్నారు.

కోవిడ్ వైరస్ సబ్ వేరియంట్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- పలమనేరు, బైరెడ్డిపల్లి

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కమిటీ ఛైర్మన్ చెంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైద్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో (జిఎన్1 - కోవిడ్ వైరస్) సబ్ వేరియంట్ విజంభిస్తున్న తరుణంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కరోనా పరిస్థితుల్లో డాక్టర్లు, సిబ్బంది బందం ఎంతలా కష్టపడ్డామో ఇప్పుడు మరోసారి అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నామని ప్రజలు భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో లాగా ప్రతిఒక్కరూ మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించాలన్నారు. ఈ వైరస్ పట్ల 60ఏళ్లు పైబడిన వారు మరికొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమావేశంలో సిఎస్ఆర్ఎంఓ శారదమ్మ, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకట్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా ప్రభుత్వ ఆసుపత్రిని ముందుకు నడిపిస్తున్నామని అందులో భాగంగా, కరోనా మళ్లీ విజంభిస్తున్న తరుణంలో ప్రజకు భరోసా కల్పిస్తూ అన్ని రకాలుగా వైద్యసేవలు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఏ అవసరం వచ్చినా వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈనెల 7వ తేదీ వంద పడకల ఆసుపత్రి నూతన భవనం రాష్ట్ర మంత్రి ప్రారంభించాల్సి ఉందని, కొన్ని కారణాల వలన ఆ తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారని తెలిపారు. ప్రజలకు 24 గంటలు మంచి వైద్య సదుపాయాలు కల్పించడమే తమ బాధ్యత అన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాల ప్రధాత జగన్మోహన్ రెడ్డి

రాష్ట్ర పాలఎకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: సంక్షేమ ఫలాల ప్రధాత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర పాలఎకిరి కార్పొరేషన్ ఛైర్మన్ కుమార్‌రాజా అన్నారు. బుధవారం మండలంలోని వెలుతురుచేను సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం సర్పంచ్ సుబ్రహ్మణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట సచివాలయానికి మంజూరైన నిధుల పట్టికను ప్రారంభించారు. అనంతరం గడిచిన కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయసలహా మండలి చైర్మన్ పాలకూరూ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్, కోఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, కిషోర్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ కాలుష్య నివారణ దినోత్సవ సదస్సు

జాతీయ సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రాజేందర్ రెడ్డి

ప్రజాశక్తి- గంగవరం: మదర్ థెరిసా విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుధవారం జాతీయ కాలుష్య నివారణ దినోత్సవ సందర్భంగా వాయు కాలుష్యం కారణాలనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించినట్లు కళాశాల అకాడమీ అధికారి రాజేందర్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వి. యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ మురళి పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం కాలుష్యం ప్రధాన సమస్యగా మారిందని దీని నివారణ కోసం ప్రభుత్వం ఎంతగానో ప్రయత్నిస్తుందని అన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరు తమ వంతు కాలుష్య నివారణ కోసం ప్రయత్నించాలని, ముఖ్యంగా విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన గంగమ్మ జాతర

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరం సంస్థానాధీశులు కాలంనాటి నుండి ప్రతి ఏడాది గంగమ్మ జాతరను డిసెంబరులోని కార్తీక మాసంలో ఆనవాయితీ ప్రకారం నిర్వహిస్తారు. జాతర సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని బుధవారం వేకువ జామున మూడు గంటలకు బంగారమ్మ ఆలయం వద్ద నుండి నగరంలోని నాలుగు రాళ్లవరకు మేళతాళాలు, ప్రత్యేక వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులను తీర్చుకొన్నారు. మహిళలు అమ్మవారివెంట వేలాది సంఖ్యలో వెయ్యి కళ్లల దుత్తలను మోసి మొక్కులను తీర్చుకున్నారు. అలాగే యువత ఆధ్వర్యంలో బండ వేషం, రాక్షసవేషం, గరగాటం, మహాశక్తి వేషకాలతో పలువురుని ఆకట్టుకున్నారు. సాయంత్రం అమ్మవారిని మేళతాళలు బాణా సంచలు పేలుస్తూ నగరం సమీపంలోని కోట చెరువులో నిమజ్జనం చేశారు. ఆలయ అధ్యక్షుడు కె. ప్రసాద్, ఉపాధ్యాక్షుడు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్పిళ్ళై గ్రామస్తులు పాల్గొన్నారు. జాతరకులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ సత్యబాబు ఆధ్వర్యంలో దస్తగిరి, ప్రసాద్, పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

కొత్త భవనంలోకి ఇండియన్ బ్యాంకు

నూతన బ్యాంకును ప్రారంభిస్తున్న డీఆర్‌డీఏ పీడీ, జోనల్ మేనేజర్

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: ఖాతాదారుల సేవ కోసమే కొత్త భవనంలోకి ఇండియన్ బ్యాంకును మార్పిడి చేసినట్లు జోనల్ మేనేజర్ సెల్వరాజ్ తెలిపారు. గంగాధరనెల్లూరు మండలం సిద్దేశ్వరకొండలో పాత కల్యాణ మండపం వద్ద ఉన్న బ్యాంకు భవనం శిథిలావస్థకు చేరిన సందర్భంగా ఇదే గ్రామంలో మురళిరెడ్డి కొత్తగా నిర్మించిన భవనంలోకి ఇండియన్ బ్యాంకును మార్పిడి చేసినట్లు తెలిపారు. నూతన బ్యాంకు భవనాన్ని డిఆర్‌డిఎ పిడి తులసి, జోనల్ మేనేజర్ సెల్వరాజ్‌తో కలిసి ప్రారంభించారు. జోనల్ మేనేజర్ సెల్వరాజ్ మాట్లాడుతూ ఇదే ప్రాంతంలో చాలా రోజులుగా పాత భవనంలో సేవలు అందించామని ఖాతాదారులకు అనుగుణంగా అధునాతన భవనంలోకి మార్పిడి చేయడం శుభపరిణామం అన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రుణాలు కింద సుమారు నాలుగు కోట్ల రూపాయల చెక్కును అందించారు. బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్, ఖాతాదారులు, రైతులు పాల్గొన్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

సచివాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండలంలోని తగవారిపల్లి సచివాలయంను బుధవారం జెడ్పి సీఈవో ప్రభాకర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సచివాలయంలో అందుబాటులో ఉండాలని, గ్రామంలో అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించాలని, ప్రతి సంక్షేమ పథకం అర్హత గల ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వ బడులల్లో విద్యార్థులకు ప్రభుత్వ అందించే పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అందించాలన్నారు. ఇంచార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి, హౌసింగ్ ఏఈ గుణశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి ట్రై సైకిల్ వితరణ

ప్రజాశక్తి- నగరి: స్థానిక భవిత కేంద్రంలో గుండ్రాజకుప్పం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ఎఫ్.దేవికి ట్రైసైకిల్‌ను వితరణగా అందించారు. బుధవారం భవిత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్‌వర్మ భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్వశిక్ష అభియాన్, భవిత కేంద్రం తరపున ట్రైసైకిల్‌ను దివ్యాంగురాలికి అందించారు. కార్యక్రమంలో ఎంఈవో నమశ్శివాయం, ఎస్‌జీఎన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పార్వతి దేవి, ఐఈడీఎస్ఎస్ ఉపాధ్యాయిని సంగీత, సహిత విద్య ఉపాధ్యాయులు కె.భవాని, ఎం.సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

దేవికి ట్రైసైకిల్‌ను వితరణగా అందిస్తున్న ప్రభాకర్ వర్మ

జిల్లాస్థాయి పోటీల్లో రాణించిన 'త్రినేత్ర'

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

కౌశల్ జిల్లాస్థాయి పోటీల్లో మండలంలోని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వతరగతి విద్యార్థి త్రినేత్ర ద్వితీయ బహుమతి సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ తెలిపారు. బుధవారం కార్వేటినగరం డైట్ కళాశాలలో జరిగిన కౌశల్- 2023 పోటీల్లో పోస్టర్ ప్రెసెంటేషన్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైందని తెలిపారు. అదేవిధంగా ఈనెల 30వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నట్టు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. త్రినేత్ర ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో

లైన్‌మెన్‌కు గాయాలు..

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని కొండ కిందపల్లెలో విద్యుత్ లైన్‌మెన్ కరెంట్ షాక్‌కు గురై గాయాలపాలై ఆసుపత్రిలో చేరిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కొండక్రిందపల్లె సమీపంలో నాగరాజు (46) విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తుండగా అనుకోకుండా విద్యుత్ సరఫరా రావడంతో కరెంట్ షాక్‌కు గురయ్యారు. అస్వస్థతకు గురైన అతడిని స్థానికులు సహాయంతో తిరుపతికి తరలించారు. ప్రమాదంపై విద్యుత్‌శాఖ అధికారుల విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

జనరల్ న్యూస్

అనాధ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అనాధ శవానికి బంగారుపాళ్యం ముస్లిం జేపీసీ సభ్యులు బుధవారం దహన సంస్కారం చేసినట్లు ముస్లిం జేపీసీ అధ్యక్షులు ఫిరోజ్ అహ్మద్ తెలిపారు. సిఐ నాగరాజురావు ఇచ్చిన ఆదేశాల మేరకు మండలం మొగలిరేశ్వర ఆలయం వద్ద శనివారం ఓ అనాధ వద్ధుడి మతదేహం ఆలయ సిబ్బంది గుర్తించి తెలిపారు. బుధవారం వరకు మృతునికి సంబంధించిన వారు రాకపోవడంతో అతనికి బంగారుపాళ్యం ముస్లిం జేపీసీ సభ్యులు దహన సంస్కారాల చేపట్టారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాబు, పంచాయతీ కార్యదర్శి చంగల్ రాయులు, ముస్లిం మండల అధ్యక్షుడు హిద్దు, కోశాధికారి షంషేర్ జేపీసీ సభ్యులు బొబ్బర్, సమీర్, సేటు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల వద్ద భద్రతపై సమీక్ష

ప్రజాశక్తి- సోమల: మండలంలో నూతనంగా నిర్మించి కార్యకలాపాలు జరుగుతున్న సచివాలయాల వద్ద రాత్రివేళలో భద్రత చేకూర్చేందుకు పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలని సమీక్షలో చర్చించారు. మండలంలో ఇటీవల రెండు సచివాలయాల వద్ద చోరీ యత్నానికి సంబంధించి ఎస్సై వెంకట నరసింహులు, ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ ప్రభాకర్, జడ్పిటిసి అమాస కుసుమ, మోహన్‌లు ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. నూతన సచివాలయాలు గ్రామాలకు దూరంగా నిర్మించడం వల్ల రాత్రివేళల్లో అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు ప్రయత్నించడం జరుగుతోందని దీనిని అరికట్టేందుకు కార్యాలయాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, రాత్రివేళల్లో వాచ్మెన్ నియమించడం చేయాలని చర్చించారు. ఎంపీడీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చర్చి పాదర్స్‌కు జీజేఎం క్రిస్మస్ కానుక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గుడిపాల మండలంలోని 60 మంది చర్చి పాదర్లకు జీజేఎం చారిటబుల్ ట్రస్ట్ వారు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రూ. 2లక్షలను జీజేఎం చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గురజాల చెన్నకేశవనాయుడు అందించారు. గుడిపాల మండల కేంరదంలోని నరహరిపేట చర్చలో ఏర్పాటు చేసిన చర్చిపాదర్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలోక్రిస్మస్ కానుకను చర్చిపాదర్స్‌కు అందించారు.

కిస్మస్ కానుక అందిస్తున్న గురజాల చెన్నకేశవ నాయుడు

రేపు 'క్రిస్మస్ హైటీ ప్రోగ్రాం'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2023వ సంవత్సరంకు సంబంధించి 'క్రిస్మస్ హైటీ ప్రోగ్రాం'ను 22వ తేదీన చిత్తూరు కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో సాయంత్రం 5 గంటలకు జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో నిర్వహించబడుననిజిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, కె. చిన్నా రెడ్డి, చిత్తూరు వారు ఒక ప్రకటన లో తెలిపారు. కావున చర్చి ఉపాసకులు, క్రైస్వ సోదర సోదరీమణులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

మెడికల్ రెప్స్ సమ్మె

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: మందుల ధరలు తగ్గించాలని, మందులపై జిఎస్టి ఎత్తి వేయాలని మెడికల్ రిప్రజెంటేటివ్‌ల దేశవ్యాప్త ఒక్కరోజు సమ్మెలో భాగంగా తిరుపతి పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ ఆధ్వర్యంలో విజయవంతం చేశారు. రామక్రిష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక చట్టాల మార్పును వ్యతిరేకిస్తున్నామన్నారు. యాజమాన్యాల దాడులు ఎక్కువయ్యాయని,పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. పని ఒత్తిడి తట్టుకోలేక రిప్రజెంటేటివ్‌లు మృతిచెందుతున్నారన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు గండికోట నాగ వెంకటేష్ సంఘీభావం తెలిపారు. యూనియన్ కార్యదర్శి రాజేష్, రాష్ట్ర కమిటి సభ్యులు ఆనంద్, యూనియన్ నాయకులు కిరణ్, శ్రీనివాస్ నాగరాజు, రాజగోపాల్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE - III ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A. NO. 1114 / 2022, CMA. NO. 8 / 2022
Pathi Sampoornamma (Died) & others .....Appellants
Vs
Pathi Krishnama Naidu & Others ....Respondents
NOTICE TO REDPONDENT NO.5 BY WAY OF SUBSTITUTE SERVIVCE
TO
R-5 : Pathi Peddabba @ Rangadu
S/o. Pathi Krishnama Naidu,
Katikapalli Village,
Kothapalli Mitta post, S.R. Puram Mandal,
Chittoor District- A.P.
Take notice that, the appellants have filed the above I.A.No.1114/2022 against you which stands posted to 27-12-2023 for your appearance. Hence you are hereby required to appear before the above named court on the aforesaid date at 10.30 a.m., onwards either in person or through an Advocate and file your objections else, the matter will be decided as exparte.
Hearing date : 27-12-2023.
R. MADHUSUDHAN RAO,
Advocate, Tirupati.

TIRUPATI URBAN DEVELOPMENT AUTHORITY, TIRUPATI.
Roc.No.1501/G1/2023 Date: 20-12-2023
PUBLIC NOTICE
TUDA has prepared Road Development Plan for formation of 80 feet road as 1st Phase within the proposed 150 feet wide Master Plan Road from Cherlopalli Junction to 200 feet wide National High Way Road at Peruru (Vakulamatha Temple), Tirupati Rural Mandal as per Sanctioned Master Plan.
The Road Development Plan/Master Plan extracts showing the above mentioned road is placed in the Notice Board at TUDA Office and also in TUDA web site in www.tudaap.in.
Hence, the general public are hereby informed to submit any objections/suggestions in this regard within 15 days from the date of this publication, to the Vice Chairman, TUDA pertaining to the above proposals failing which it will be construed that there are no objections/ suggestions etc., and the above proposals will be processed as per rules
Vice Chairman,
Tirupati Urban Development Authority, Tirupati.